క్లుప్తంగా

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



సీతారాములను దర్శించుకుంటున్న నాయకులు, భక్తులు

గుర్ల:భూపాలపురంలోని రామాలయంలో సీతారాముల విగ్రహాల ప్రాణప్రతిష్ఠను ఆలయ కమిటీ నిర్వాహకులు శీర అప్పలనాయుడు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆల య ప్రాంగణంలో సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిపించారు. సీతారాముల ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయరాజు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు దర్శించుకున్నారు.

చీపురుపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



అగ్రహారంలో కవాతు చేస్తున్న పోలీసులు

చీపురుపల్లిరూరల్: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా ప్రజలంతా సహకరించాలని కోరుతూ చీపురుపల్లి సీఐ షణ్ముకరావు ఆధ్వర్యంలో చీపురుపల్లి పట్టణంలోని వంగపల్లిపేట,అగ్రహారం ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలు,సివిల్ పోలీసులు శని వారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓ టుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాల ని ప్రజలకు సూచించారు. ఎస్‌ఐ కిరణ్‌కుమార్‌నాయుడు, ఆర్పీఎఫ్ ఎస్‌ఐ ఎల్.ఆర్.జాత్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన అవసరం



ఎస్.కోటలో ఎన్నికల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

శృంగవరపుకోట: ఎన్నికల విధులపై ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరమని, మానవ తప్పిదాలకు అవకాశం లేకుండా చూడాలని, దీనికోసం శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని పీఓ, ఏపీఓలకు కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన రెండోవిడత ఎన్నికల శిక్షణ తరగతులను ఆమె పరిశీలించారు. ప్రతి పీఓ, ఏపీఓకు పోలింగ్ విధానంపై కచ్చితమైన అవగాహన అవసరమన్నారు. ఎన్నికల్లో పలు అంశాలపై ఉపాధ్యాయులను ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. ఆమె వెంట ఆర్వో మురళీకృష్ణ, ఏఆర్వో కిరణ్ కుమార్ ఉన్నారు.

చేసిన మంచిని వివరించండి



నెలివాడలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమైన ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, పార్టీలకతీతంగా అర్హులకు పథకాలు అందిన తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,నాయకులపై ఉందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. నెలివాడ, వేంద్రాం గ్రామాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలతో శని వారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ల విజయానికి సైనికుల్లా పని చేయాలని కోరారు. జెడ్పీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మండల కన్వీనర్ పల్లి రఘు, స్థానిక నాయకులు తాళ్లపూడి అప్పలనాయుడు, కర్రోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించండి

వేపాడ: ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమాదేవి సూచించారు. సోంపురం గ్రామంలోని రాయిబండ చెరువులో శనివారం ఉపాధి పనులు చేస్తున్న వేతనాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల వద్దే ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప వీలైనంత వరకు ప్రయాణాలు తగ్గించుకోవాలని సూచించారు. ఎక్కువగా నీళ్లు తాగాలని, కాటన్ దుస్తులు ధరిం చాలని చెప్పారు. చెమట పట్టకపోవటం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్ వంటివి వడదెబ్బ లక్షణాలు అన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మూర్తి, హెచ్‌ఎస్ శేఖర్, ఏఎన్‌ఎం స్వప్నకుమారి, ఆశ కార్యకర్తలు శాంతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి

- ఎన్నికల ప్రచారంలో మంత్రి బొత్స సత్యనారాయణ



గుర్ల: లవిడాంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

గుర్ల: పేద ప్రజల సంక్షేమం, వారి ఆర్థిక ప్రగతి, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ ప్రజలను కోరారు. మండలంలోని లవిడాంలో శనివారం సాయంత్రం ఆయన ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు మంచి జరిగితేనే మాకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. పార్టీలకతీతంగా, లంచాలకు తావులేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలతో పాటు పారదర్శక పాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావా ల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపా యాలు మెరుగుపరిచామని, ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని చెప్పారు. చీపురుపల్లి ఎమ్మెల్యేగా తనకు, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివా సరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గరివిడి ఫ్యాక్టరీని, చుట్టుపక్క ఉన్న మైనింగ్ ఫ్యాక్టరీలను తెరిపించి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, నాయకులు బొత్స సందీప్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, ఎల్.కామునాయుడు, బూర్లె అప్పలస్వామి, రౌతు తౌడు పాల్గొన్నారు.

ఎన్నికలయ్యాక టీడీపీ నాయకులు కనిపించరు



కొండలావేరులో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

మెరకముడిదాం: ఎన్నికలు వచ్చేటప్పుడు టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి బూటకపు హామీలు ఇస్తూ మాయ మాటలు చెబుతారని, తర్వాత కనిపించరని, ప్రజలు ఏమైపోయినా వారికి అనవసరమని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొండలావేరు గ్రామంలో శనివారం రాత్రి జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ టీడీపీ నాయకుల్లా తాము ఎన్నికల సమయంలో వచ్చి తర్వాత కనిపించకుండా పోయే రకం కాదని, నిత్యం మీ మధ్యే ఉంటున్నామని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారికి ఓటేయాలని ప్రజలకు సూచించారు. మూడుసార్లు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కొండలావేరు గ్రామానికి తారురోడ్డు వేయించడంతో పాటు ఇక్కడి ప్రజల ఇలవేల్పు కంచమ్మతల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసి చూపించామన్నారు. అలాగే గతంలో ప్రత్యేక నిధులతో తాగునీటి కోసం బోరు ఏర్పాటు చేశామని, తాజాగా తాగునీటి సమస్య వచ్చిందని గ్రామానికి చెందిన మహిళలు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం సమస్యను పరిష్కరిస్తామన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి:

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొండలావేరు గ్రామంలో గతంలో ఎక్కడ చూసినా పూరిళ్లలే దర్శనమిచ్చేవన్నారు. చీపురుపల్లి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణ గెలిచిన తర్వాత గ్రామంలో ప్రతీ ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు చేసి వారికి సొంతిల్లు కల్పించిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణదేనన్నారు. గ్రామానికి సంబంధించి పేద విద్యార్థులు పదోతరగతి తర్వాత ఇంటర్మీడియట్ చదువుల కోసం చీపురుపల్లి వెళ్లాల్సి వచ్చేదని, గ్రామానికి సమీపంలోని సోమలింగాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి చీపురుపల్లి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణకు, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్‌గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నాయకులు డాక్టర్ బొత్స సందీప్‌బాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, పప్పల కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ టి.హరిబాబు, కందుల మల్లికార్జునరావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు



జామి: భీమసింగిలో పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

జామి: మండలంలోని భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వద్ద ఆలయంలో వేంకటేశ్వరస్వామికి శనివారం విశేష పూజలు చేశారు. స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



గజపతినగరం: ఎం.వెంకటాపురంలో వేంకటేశ్వరస్వామికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

ఎం.వెంకటాపురంలో..

గజపతినగరం: ఎం.వెంకటాపురం గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అర్చకులు చిన్ని భక్తులతో అభిషేకాలు చేయించి, వివిధ పూలమాలలతో అలంకరించారు.

టీడీపీ మాయమాటలు నమ్మొద్దు

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

గంట్యాడ: ఎన్నికల సమయం కావడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయ మాటలు చెబుతూ, బూటకపు హామీలు ఇస్తూ మోసం చేయాలని చూస్తారని, వారి మాటలను నమ్మవద్దని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ప్రజలకు సూచించారు. మండలంలోని లక్కిడాం, ఆర్.వసంత, వసంత గ్రామాల్లో శనివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చా రని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం చేయించుకునేందుకు వ్యయ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచి ప్రజారోగ్యానికి భరోసా ఇచ్చారని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజలకు ప్రభుత్వసేవలు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా వైద్యసేవలు చేరువ చేశారని వివరించారు. గజపతిన గరం నియోజకవర్గంలో రూ.1,100 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయు డు, వైస్ ఎంపీపీ కిలపర్తి వెంకటలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, నాయకులు నారాయణమూర్తిరాజు, లచ్చిరెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



లక్కిడాం గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



లక్కిడాంలో సభకు హాజరైన ప్రజలు

పేదల సంక్షేమమే పరమావధి

గంట్యాడ: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగించారని, సంక్షేమ పాలన కొనసాగా లంటే జగన్ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని పెదవేమలి, మురపాక, సిరిపురం గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారని, 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అన్ని వర్గాలనూ మోసం చేశాడని గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గజపతినగరం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, విజయనగరం ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. పెదవేమలి ఎంపీటీసీ పాటుపురెడ్డి భవాని, సర్పంచ్‌లు వర్రి పాపునాయుడు, ఈదుబిల్లి రమేష్‌కుమార్, గుంట్రపు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



పెదవేమలిప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

ఓటు వేసి రాజ్యాంగాన్ని గౌరవిద్దాం..



కరపత్రాలు విడుదల చేస్తున్న ఓటరు అక్షరాస్యత వేదిక సభ్యులు

శృంగవరపుకోట: ఓటు వేద్దాం ..రాజ్యాంగాన్ని గౌరవిద్దాం అంటూ ఎస్.కోట పట్టణంలో ఓటు హక్కు వినియోగంపై స్థానిక దేవీ బొమ్మ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఓటరు అక్షరాస్యత వేదిక నేతృత్వంలో శనివారం అవగాహన కల్పించారు. వేదిక ముఖ్య సలహాదారు డాక్టర్ త్రినాథరావు ఎలక్షన్‌ కమిషన్ ఇచ్చిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఓటు వేద్దాం...ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేశారు. త్రినాథరావు మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగి పోయి భవిష్యత్‌ను తాకట్టు పెట్టటం సరికాదన్నారు. ఓటర్లను చైతన్య పరిచేలా వేదిక పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. వేదిక వ్యవస్థాపకులు సూర్యారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని, జవాబుదారీతనంతో పనిచేసే ప్రభుత్వం రావాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. న్యాయవాది బి.చంద్రశేఖర్, వి.సన్యాసప్పడు, ఎల్.సాంబమూర్తి, సీహెచ్.రామకృష్ణ, పి.వెంకటేశ్వర్లు, కె.కొండలరావు, జగ్గారావు, జి.ధనుంజయ్ పాల్గొన్నారు.

పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయండి

బొండపల్లి: ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశాల్లో వేతనదారులకు నీడ కోసం టెంట్లతో పాటు తాగు నీరు, ప్రాథమిక చికిత్స కిట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు అన్నారు. మండలంలోని ఎం.కొత్తవలస గ్రామంలోని చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. వేతనదారుల మస్టర్ల సీట్లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 11 గంటలులోగా పనులను ముగించాలని వేతనదారులకు సూచించారు. ఉపాధి సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ గరిష్ఠ వేతనం అందుతున్నారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

నగదు తరలిస్తే పత్రాలు తప్పనిసరి

బొండపల్లి: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదును తరలించాల్సి వస్తే తప్పనిసరిగా అందుకు తగినపత్రాలు ఉండాలని ఎస్‌ఐ కె.లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి-26పై పోలీసు సిబ్బందితో కలిసి శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహ నాల్లో ఎక్కువ మొత్తంలో నగదు కాని, వస్తువులు కాని తరలించా ల్సి వచ్చేటప్పుడు సంబంధిత పత్రాలు ఉండాలని చెప్పారు.

రైల్వే స్టేషన్ల వద్ద తనిఖీలు

దత్తిరాజేరు: మండలంలోని కోమటిపల్లి రైల్వే స్టేషన్ వద్ద, మరడాం,పెదమానాపురం రహదారులపై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వాణిశ్రీ ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా తనిఖీలు చేశారు. ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా సోదాలు చేశారు. అనుమతులు లేకుండా ఎక్కువ మొత్తంలో వస్తు, సామగ్రిని, పరిమితికి మించి నగదు తరలించరాదని వాహన చోదకులకు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సూచించారు. నగదు,వస్తు సామగ్రి తరలించేటప్పుడు తగిన ఆధారాలు చూపించాలని అన్నారు.



బొండపల్లి: జాతీయరహదారి-26పై వాహన తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ లక్ష్మణరావు, పోలీసులు

ప్రతి ఊరికి.. ప్రతి ఇంటికీ మంచి చేశాం

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఊరిలో అభివృద్ధి జరిగిందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని 202 కాలనీ, దెందేరు, గనిశెట్టిపాలెం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. ప్రచార సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పేరు చెబితే సంక్షేమం, అభివృద్ధి గుర్తుకు వస్తాయని, టీడీపీ అధినేత చంద్రబాబు పేరు చెబితే వంచన, మోసం గుర్తుకువస్తాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనన్ని పథకాలను పేద ప్రజల కోసం సీఎం జగన్ అమలు చేశారని, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చారన్నారు. ఆయనకు పేద,బడుగు బలహీన వర్గాల ప్రజలే అండాదండా అని అన్నారు. ఇక్కడి టీడీపీ మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆమె మామ అప్పలనాయుడు తొమ్మిది పర్యాయాలు ఎమ్మెల్యేలుగా పని చేశారని, నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని, ప్రజలకు అవసరమైన కనీస వసతులు కూడా కల్పించలేక పోయారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాల్లో సిమెంట్ రోడ్లు,కాలువలు, కమ్యూనిటీ భవనాలు, సచివాలయ, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల భవనాలు నిర్మించామని చెప్పారు. టీడీపీ నాయకుల కల్లబొల్లి మాటలు, బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాను గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరమణ, దెందేరు,గనిశెట్టిపాలెం సర్పంచ్‌లు విరోతి వెంక టరమణ,జామి ఈశ్వరరావు, ఎంపీటీసీ వెలగల వెంకటరమణ, నాయకులు మేలాస్త్రీ అప్పారావు,మదీన అప్పలరమణ, గొర్లె శ్రీనివాసరావు,గొరపల్లి రవికుమార్, వై.మాధవరావు,పల్లా భీష్మ, కారుమూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దెందేరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



202 కాలనీలో ఎమ్మెల్యే కడుబండికి హారతులు పడుతున్న మహిళలు

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు మరోసారి ప్రభంజనం సృష్టిస్తుందని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. చీపురుపల్లి, గజపతినగరం , ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాస రావు, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీ లక్ష్మికి మద్దతుగా చీపురుపల్లి, గజపతినగరం, వేపాడ, కొత్తవలస, ఎల్.కోట మండలాల నాయకులు శనివారం ఉపాధి పనిప్రదేశాల్లో, ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

– చీపురుపల్లి/గజపతినగరం రూరల్/కొత్తవలస/వేపాడ/లక్కవరపుకోట




చీపురుపల్లి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కెల్లపాలెంలో ఉపాధి వేతనదారులను కోరుతున్న నాయకులు



లక్కవరపుకోట: మల్లివీడులో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు తదితరులు



కొత్తవలస: మంగళపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి తదితరులు



గజపతినగరం రూరల్: కొణిశ గ్రామంలో ఉపాధి వేతనదారులను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు